వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 15 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



# కాంగ్రెస్‌లో పదవుల పండగ!

- వారంలోపే నామినేటెడ్ పోస్టుల భర్తీకి చాన్స్

- గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు కూడా
- మీనాక్షి, మహేశ్‌గౌడ్‌కు నివేదికలు
- నియోజకవర్గానికి రెండు చొప్పున పేర్లు
- నేడు సీఎంతో మీనాక్షి, మహేశ్ భేటీ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ

కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున పేర్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిపాదనలపైన బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయి చర్చించనున్నారు. ఇందులోనే పదవుల భర్తీకి సంబంధించి మరింత స్పష్టత రానుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎంత త్వరగా ప్రతిపాదనలు పంపిస్తే.. అంత త్వరగా ఆమోదించి పంపుతానంటూ ఇటీవల టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీల్లో సీఎం రేవంత్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. జాబితా రూపకల్పనలో ఇన్‌చార్జి మంత్రులు అలసత్వం వహిస్తున్నారంటూ ఓ సందర్భంలో అసహనం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం వద్దకు జాబితా చేరనున్న నేపథ్యంలో ఆమోదం లాంఛనమేనని, వారంలోపే పోస్టుల భర్తీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను కూడా వారం లోపే ప్రకటించనున్నట్లు పేర్కొంటున్నాయి. పార్టీ కమిటీల కూర్పుతోపాటు నామినేటెడ్ పదవుల భర్తీకి పేర్లు ప్రతిపాదించేందుకు టీపీసీసీ నియమించిన పరిశీలకులతో మంగళవారం మీనాక్షీ నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం ఏడు గంటల దాకా ఉమ్మడి జిల్లాల వారీగా జరిగిన సమావేశాల్లో ప్రతిపాదించిన పేర్లు, ఇతర అంశాలకు సంబంధించి మీనాక్షి, మహేశ్‌గౌడ్ లేవనెత్తిన సందేహాలను పరిశీలకులు నివృత్తి చేశారు. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇద్దరి పేర్లను ప్రతిపాదించగా, పార్టీ కమిటీల కూర్పు, పదవుల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చామని, సామాజిక న్యాయానికీ పెద్ద పీట వేశామని వివరించారు. కాగా, నామినేటెడ్ పోస్టుల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి.. నిర్ణయం తీసుకుంటామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తెలిపారు. పరిశీలకులు, నేతలతో సమావేశాల తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు సుదీర్ఘంగా సేవలందించిన ముఖేశ్‌గౌడ్, శివశంకర్‌ల విగ్రహాలను హైదరాబాద్‌లో పెట్టాలని కార్యకర్తలు అడుగుతున్నారని, ఈ విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు.



-మిగతా

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA


రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 15 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-


# కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్



## 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు

- అండర్ గ్రౌండ్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు చర్యలు
- కోర్ సిటీలో కాలుష్య నియంత్రణపై దృష్టి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,- ప్రజా స్వేచ్ఛ

హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని -మిగతా 3 లో



## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు వార్తలు అవాస్తవం..

- విదేశాంగ శాఖ వర్గాలు స్పష్టం

న్యూఢిల్లీ -- ప్రజా స్వేచ్ఛ

కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దైందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు -మిగతా 3 లో

## కాల్పుల విరమణలో మూడో దేశం

# జోక్యం లేదు




## ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం

- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం

న్యూఢిల్లీ,- ప్రజా స్వేచ్ఛ

పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. -మిగతా 3 లో



## సైన్యం చేతులు కట్టేసి. పాక్‌తో సయోధ్య

- ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్

న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ

ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ -మిగతా 3 లో



## చిదంబరం జీ.. వారు పాక్‌కు చెందిన ఉగ్రవాదులేనని చెప్పడానికి ప్రూఫ్స ఉన్నాయి

- ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉంది
- ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారే
- ఆపరేషన్ మహాదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నాము

న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ

26 మందిని బలిగొన్న పహల్గాం దాడి ఉగ్రవాదులు స్వదేశీ వ్యక్తులంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరంచేసిన వ్యాఖ్యలపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ తమ వద్ద ఉన్నాయని షా స్పష్టం చేశారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. పహల్గాం దాడికి ఆపరేషన్ మహాదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఆపరేషన్ ద్వారా పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సభలో ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా దాడికి -మిగతా 3 లో



## రాజాసింగ్ .. రా అంటే మళ్లీ వాలిపోతా

- బీజేపీ నా సొంతిల్లు...కొన్నిపొరపాట్లు జరిగాయి
- గోషామహల్‌కుఉప ఎన్నిక రానేరాదు
- ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,- ప్రజా స్వేచ్ఛ

గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను బీజేపీ ఎమ్మెల్యే అని చెప్పొచ్చని, గోషామహల్‌కు మూడేళు తానే ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. కొన్ని తాను తప్పులు చేశానని, సోషల్ మీడియా మరికొన్ని తప్పుడు ప్రచారం చేసిందన్నారు. తమ పార్టీలో మిత్రులు, శత్రువులు ఉంటారని చెప్పారు. మీడియాకు రాజా సింగ్ లీక్‌లు ఇస్తున్నారని మా వాళ్లే కొందరు ఢిల్లీకి పిర్యాదు -మిగతా 3 లో

## ఉగ్రవాదుల దాడికి ఎవరు బాధ్యులో చెప్పరా?

- కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితి ఉందని ఎలా చెబుతారు
- పహల్గామ్ దాడి ముమ్మాటికీ నిఘా వైఫల్యమే
- సిందూర్‌పై చర్చలో ప్రియాంక విమర్శలు



న్యూఢిల్లీ, - ప్రజా స్వేచ్ఛ

జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెబుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతా సజావుగానే ఉంటే, శాంతి భద్రతలు నెలకొని ఉంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం -మిగతా 3 లో



## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా
- జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక

హైదరాబాద్- ప్రజా స్వేచ్ఛ

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 -మిగతా 3 లో

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

- ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం
- 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
- మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తమ్



నాగార్జునసాగర్, - - ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ -మిగతా 3 లో

-మిగతా

## ఛత్తీస్‌గఢ్‌లో భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్



ఛత్తీస్‌గఢ్ – ప్రజా స్వేచ్ఛ

ఛత్తీస్‌గఢ్ లో భద్రతాబలగాల కు, మావోయిస్టుల కు మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోంది. సుక్మా జిల్లాలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారం అందుకున్న భద్రతాబలగాలు అక్కడికి వెళ్లి కూంబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.సుక్మా డిస్ట్రిక్ట్ రెస్పాన్స్ గ్రూప్ సెంట్రల్ రిజర్వ్‌డ్ పోలీస్ ఫోర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ , స్థానిక పోలీసులు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ విషయాన్ని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ మీడియాకు వెల్లడించారు. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## హిమాచల్ ప్రదేశ్‌లో మరోసారి క్లౌడ్‌బరస్ట్..

### ముగ్గురు మృతి.. కొట్టుకుపోయిన వాహనాలు

న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ .



హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను మరోసారి భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. మండి జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా సంభవించిన వరదలు విధ్వంసం సృష్టించాయి. తాజా విపత్తులో ముగ్గురు మరణించినట్లు అధికారులు తెలిపారు. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు.ఈ వరదలకు అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. మరికొన్ని బురదమట్టిలో కూరుకుపోయాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ వర్షాలకు బియాస్, సుకేటి, సకోడి నదులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. భారీ వర్షం కారణంగా మండి జిల్లాలోని సదర్ ప్రాంతంలో విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్యాలెస్ కాలనీ, జోనల్ హాస్పిటల్ సహా పలు ప్రదేశాల్లో వర్షం విధ్వంసం సృష్టించింది. పోలీసు శాఖ, ఎన్డీఆర్ఎఫ్, హోమ్ గార్డ్, అగ్నిమాపక శాఖ అధికారులు రక్షణ, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ వర్షాలకు పలు రహదారులను అధికారులు మూసివేశారు.

## సీజ్‌ఫైర్‌ను కంబోడియా ఉల్లంఘించింది


న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ



కాల్పుల విరమణను కంబోడియా ఉల్లంఘించిందని థాయిలాండ్ ఆర్మీ మంగళవారం వెల్లడించింది. పూర్తిగా అటవీ ప్రాంతంతో కూడిన తమ సరిహద్దులో దాడులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సోమవారం మలేషియాలో జరిగిన శాంతి చర్చల తర్వాత, అర్ధరాత్రి నుండి కాల్పుల విరమణ ప్రారంభమవుతుందని ఇరుదేశాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.కాల్పుల విరమణ అమల్లోకి వచ్చే సమయంలో, కంబోడియా దళాలు తమ భూభాగంలోని అనేక ప్రాంతాల్లో సాయుధ దాడులు ప్రారంభించినట్లు తమ వర్గాలు గుర్తించాయని థాయిలాండ్ ఆర్మీ ప్రతినిధి వింథాయ్ సువారీ అన్నారు. ఇది ఒప్పందాన్ని ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించడమే కాకుండా పరస్పర విశ్వాసాన్ని దెబ్బతీసే స్పష్టమైన ప్రయత్నం అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. థాయిలాండ్ తగిన విధంగా స్పందిస్తుందని, ఆత్మరక్షణ కోసం తమ చట్టబద్ధమైన హక్కును వినియోగించుకుంటుందని అన్నారు.ఈ వార్తలను కంబోడియా ఖండించింది. అర్ధరాత్రి 12 గంటలకు కాల్పుల విరమణ తర్వాత ఆర్మీని వెనక్కి రప్పించినట్లు కంబోడియా ప్రధాని హున్ మానెట్ పేర్కొన్నారు.

## జిఎస్ఎల్‌వి ఎఫ్-16 కౌంట్‌డౌన్.. నేడు ప్రయోగం

సూళ్లూరుపేట– ప్రజా స్వేచ్ఛ



భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం 5.40 గంటలకు నింగిలోకి నిస్సార్ శాటిలైటు జిఎస్ఎల్‌వి ఎఫ్ - 16 ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు నింగిలోకి పంప నున్నారు. నాసా, ఇస్రో సంయుక్తంగా చేపట్టిన 2392 కిలోల బరువు కలిగిన నిస్సార్ శాటిలైటు 747 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య అనువర్తన కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. భూకక్ష్యలోకి చేరిన 40 రోజుల తరువాత పరిశీలనను ఈ శాటిలైట్ మొదలు పెట్టనుంది. భూమిపై విపత్తులు, ఇతర మార్పులను సూక్ష్మ పరిశీలనతో పాటు అత్యంత సూక్ష్మమైన ఛాయాచిత్రాలను నిశితంగా పరిశీలించి ఇస్రోకు స్పష్టమైన సమాచారాన్ని అందించనుంది. మంగళవారం మధ్యాహ్నం 2.10 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ మొదలైంది. ఇది నిరంతరా యంగా 27.30 గంటలపాటు సాగిన అనంతరం బుధవారం సాయంత్రం ఐదు గంటల 40 నిమిషా లకు నింగిలోకి దూసుకు పోనుంది. ఈ ఏర్పాట్లను ఇస్రో చైర్మన్ నారాయణ పర్యవేక్షిస్తున్నారు. సోమవారం సాయంత్రానికి అమెరికన్ (నాసా) శాస్త్రవేత్తలు ఇస్రోకు చేరుకున్నారు.

# ఉక్రెయిన్ జైలుపై రష్యా వైమానిక దాడి..

### 17 మంది మృతి, 80 మందికి గాయాలు

న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ

రష్యా - ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. తాజాగా సోమవారం అర్ధరాత్రి తమ ఉక్రెయిన్‌లోని జైలుపై రష్యా వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో 17 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. మరో 80 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. ఉక్రెయిన్ అధికారులు మంగళవారం ఈ విషయాన్ని వెల్లడించారు.ఉక్రెయిన్‌లోని ఆగ్నేయ జపోర్జియా ప్రాంతంలోని జైలుపై ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. బిలెన్‌కివ్స్కాలోని మరో కాలనీపై కూడా ఈ దాడుల ప్రభావం కన్పించిందని పేర్కొన్నారు. దాడిలో జైలు డైనింగ్ హాలుతో సహా పరిపాలనా, క్వారంటైన్ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నాయని వెల్లడించారు. మరో




మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతిన్నదని, ప్రసూతి ఆస్పత్రితో సహా పలు ఆస్పత్రుల్లోని వైద్య సౌకర్యాలు నాశనమయ్యాయని తెలిపారు.ఈ దాడుల సమయంలో ఖైదీలు ఎవరూ జైలు నుంచి తప్పించుకోలేదని అధికారులు స్పష్టంచేశారు. దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నమని పేర్కొన్నారు. జైళ్ల లాంటి పౌరుల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. రష్యా ప్రయోగించిన వాటిల్లో 32 డ్రోన్‌లను అడ్డుకున్నామని ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. కాగా రష్యా - ఉక్రెయిన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతోంది.పరస్పరం డ్రోన్ల దాడులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపి శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా శాంతిచర్చలకు వచ్చేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇటీవల 50 రోజులు గడువు ఇచ్చారు. తాజాగా ఆ గడువును కూడా ఆయన కుదించారు. మరో 10-12 రోజుల్లో శాంతిచర్చలు కొలిక్కి రాకపోతే ఆ దేశంపై ఆంక్షలు, సుంకాలు మరింత పెంచుతానని హెచ్చరించారు.

# పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం

న్యూఢిల్లీ– ప్రజా స్వేచ్ఛ

ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు.ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు.



ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు.కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు.మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం

న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ

కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ ఓటర్ల జాబితా ను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను



జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టంచేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలో ఉన్న అనేక మంది ఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్‌లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు.దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్‌లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్‌లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డుకు, ఓటర్ ఐడీకి చోటు కల్పించాలని ఈసీని ఆదేశించింది.

# పహల్గాం దాడి ఉగ్రవాదుల్లో ముగ్గుర్ని హతమార్చాం..

### సిందూర్‌పై చర్చ సందర్భంగా అమిత్ షా

న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ

ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా ఇవాళ షా మాట్లాడారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడించారు.పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి



చంపారు. మంతం, పేరు అడిగి మరీ చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు.

# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

(మొదటి తరువాయి)

ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది.

## చిదంబరం జీ.. వారు పాక్‌కు చెందిన ఉగ్రవాదులేనని చెప్పడానికి ప్రూఫ్స్ ఉన్నాయి

(మొదటి తరువాయి)

పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ ఉన్నాయని వెల్లడించారు.'చిదంబరం జీ నిన్న ఓ ప్రశ్న లేవనెత్తారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని రుజువు ఏమిటని..? అడుగుతున్నారు. ఆయన ఎవరిని కాపాడాలనుకుంటున్నారు..? పాకిస్థాన్‌ను సమర్థించడం ద్వారా ఆయనకు ఏం వస్తుంది..? ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైన ముగ్గురు పాక్‌కు చెందిన ఉగ్రవాదులే. అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. వారి దగ్గర పాక్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయి. ఆ ముగ్గురి ఉగ్రవాదుల ఓటర్ వివరాలూ ఉన్నాయి. చిదంబరం పాక్‌కు క్లీన్‌చిట్ ఎందుకుఇచ్చారు..? పాకిస్థాన్‌ను కాపాడేందుకు వారు చేస్తున్న కుట్రను 130 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు' అంటూ అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదుల దాడికి ఎవరు బాధ్యులో చెప్పరా?

(మొదటి తరువాయి)

ఉగ్రదాడిపై లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. భారత సాయుధ బలగాల సేవలు, త్యాగాలను ప్రశంసించారు. జాతీయ భద్రతపై చెక్కుచెదరని వారి సంకల్పాన్ని కొనియాడారు. పహల్గాంలో పర్యాటకులను దారుణంగా చంపారని, వివరాలు అడిగి మరీ చంపారని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. భార్య కళ్లముందే శుభమ్ అనే వ్యక్తిని చంపేశారని అన్నారు. పహల్గాంలో పర్యాటకుల దగ్గర భద్రతా సిబ్బంది ఎందుకు లేరని సూటిగా ప్రశ్నించారు. పర్యాటకుల భద్రత కేంద్ర ప్రభుత్వానిది కాదా? అంటూ నిలదీశారు. ఇది నిఘా సంస్థల వైఫల్యం కాదా? అని ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిది? ప్రధాన మంత్రిదా? హోం మంత్రిదా? రక్షణ మంత్రిదా? నేషనల్ సెక్యూరిటీ- అడ్వయిజర్దా? ఎవరైనా రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. జాతీయ భద్రత విషయంలో తీవ్రలోపం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని అమిత్‌షా చెబుతున్నారని, అయితే కశ్మీర్‌లో గతంలోనూ టీఎఆర్ఎఫ్ దాడులు చేసిందని గుర్తు చేశారు. టీఆర్ఎఫ్ వరుస దాడులు చేస్తుంటే కేంద్రం ఏం చేస్తోందన్నారు. రక్షణమంత్రి గంటసేపు సభలో చాలా విషయాలు మాట్లాడారని, కానీ ఒక పాయింట్ ప్రస్తావించలేదన్నారు. ఏప్రిల్ 12న పట్టపగలే ఉగ్రదాడి ఎలా, ఎందుకు జరిగిందో చెప్పలేదన్నారు. 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌లో టెర్రరిస్టులను చంపినందుకు సోనియా గాంధీ కంటతడిపెట్టారంటూ హోంమంత్రి అమిత్‌షా ఆరోపించడాన్ని ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. తన కుటుంబం కూడా వ్యక్తిగతంగా నష్టపోయిందన్నారు. ఉగ్రవాదుల చేతిలో తన తండ్రి ప్రాణాలు కోల్పోయినప్పుడు తన తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

(మొదటి తరువాయి)

మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

(మొదటి తరువాయి)

గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢిల్లీలో




చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు-న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటు-న్న బీజేపీకి బీసీలపై చిత్తశుద్ధి లేదని కవిత ధ్వజమెత్తారు.

## కాలుష్యరహిత సిటీగా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## సైన్యం చేతులు కట్టేసి. పాక్‌తో సయోధ్య

(మొదటి తరువాయి)

కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు. పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.

## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు వార్తలు అవాస్తవం..

మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

## రాజాసింగ్ .. రా అంటే మళ్లీ వాలిపోతా



(మొదటి తరువాయి)

చేశారని తెలిపారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్నారు. బీజేపీ పార్టీకి మాత్రమే రాజీనామా చేశానని, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు. బీజేపీ తన ఇల్లు అని, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీలోకి వెళ్లిపోతాను అని రాజా సింగ్ చెప్పారు. పెన్ డ్రైవ్‌లో నా మీద ఫిర్యాదులు పంపించారు. పిర్యాదులు, సోషల్ మీడియా వార్తలతోనా రాజీనామాను పెద్దలు ఆమోదించారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదు. నేను పార్టీకి రాజీనామా చేశాను, ఎమ్మెల్యేగా రాజీనామా చేయలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్కడ ఉప ఎన్నిక జరగకుండా ఇక్కడ ఎలా జరుగుతుంది. ఉప ఎన్నిక వస్తుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పాత బట్టలు ఐరన్ చేసుకొని తిరుగుతున్నారు. కొందరు మా పార్టీ వాళ్లు కూడా తిరుగుతున్నారు. మూడేళ్లు ఎమ్మెల్యేను నేనే. మా పెద్దవాళ్లు పిలిస్తే ఢిల్లీ వెళ్లి మాట్లాడుతాను. అన్ని విషయాలు పార్టీకి చెబుతాను. చాలా మంది పార్టీనీ ఎందుకు విడిచి వెళ్లరు, ఇతర పార్టీల నుండి వచ్చిన వారు అవమానాలు ఎందుకు భరిస్తున్నారు.. ఇవన్నీ చెబుతాను. ఇవాళ లేకపోతే రేపు అయినా పిలుస్తారు అని అనుకుంటున్నా' అని ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు. నేను బీజేపీ హై కమాండ్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మా అధిష్ఠానం పిలుస్తుందనే నమ్మకం ఉంది. వేరే పార్టీలో ఉండలేను, ఆ పార్టీలకి నేను మ్యాచ్ కాను. బీజేపీ నా ఇల్లు, రాజా సింగ్ రా అంటే వెంటనే పార్టీ లోకి వెళ్లిపోతాను. నా వెనుక ఎవరు లేరు. గతం లో 14 నెలలు బీజేపీ నుండి సస్పెండ్ అయ్యాను. నా శత్రువులు పార్టీలో ఉన్నారు, ఇతర పార్టీలో కూడా ఉన్నారు. నేను ఏ పార్టీలోకి వెళ్లినా ఆ పార్టీకి నష్టమే. టీ-డీపీ, శివసేన, జనసేన ఈ మూడు పార్టీలు మా అలియన్స్ పార్టీలే. ధర్మ ప్రచారం, నియోజకవర్గం ప్రజలే ఈ రెండే నా ముందున్న అంశాలు. నా లాంటి వాళ్ళు వస్తారు పోతారు, బీజేపీ ఉండాలి. తెలంగాణలో ఉన్న వారికి ఇవాళ కాకున్న రేపు అయినా బుద్ధి వస్తుంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది' అని ఎమ్మెల్యే రాజా సింగ్ ధీమా వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిధులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.

# బైసారన్‌లో ఎందుకు భద్రతను ఏర్పాటు చేయలేదు?



న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వద్రా లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ.. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండించారు. బైసారన్ వ్యాలీలో ఎందుకు భద్రతను ఏర్పాటు చేయలేదని ఆమె ప్రశ్నించారు. సరైన భద్రత లేకపోవడం వల్లే అక్కడ ఉగ్రదాడి జరిగినట్లు ఆమె ఆరోపించారు. దాని వల్లే 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆమె వెల్లడించారు. ప్రభుత్వంపై బాధ్యతతో టూరిస్టులు బైసారన్ లోయకు వెళ్లారని, కానీ ప్రభుత్వం మాత్రం దేవుడి మీద భరోసా వేసిందన్నారు. 2019లో టీఆర్‌ఎఫ్ ఉగ్ర సంస్థ ఏర్పడిందని, ఆర్మీ అధికారుల్ని చంపుతూ 25 సార్లు ఉగ్రదాడులకు పాల్పడిందని, కానీ 2023లో ఆ సంస్థను ఉగ్ర సంస్థగా ప్రకటించారన్నారు. బైసారన్‌లో జరిగిన భద్రతా లోపాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవరైనా తమ పదువులకు రాజీనామా చేశారా అని ప్రియాంకా గాంధీ వద్రా అడిగారు.నెహ్రూ గురించి బీజేపీ నేతలు ప్రస్తావించడంతో.. ఆమె మాట్లాడుతూ మీరు గతం గురించి చెబుతున్నారని, కానీ తాను మాత్రం ప్రస్తుత పరిస్థితి గురించి మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. 11 ఏళ్లు అధికారంలో ఉన్నారని, దానికి బాధ్యత తీసుకోవాలన్నారు. ముంబైలో 2008లో జరిగిన సెప్టెంబర్ 26 దాడుల తర్వాత ఆ రాష్ట్ర సీఎం, హోంశాఖ మంత్రి రాజీనామా చేసినట్లు ఆమె గుర్తు చేశారు. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కేంద్ర హోంశాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయలేదని ఆమె ప్రశ్నించారు.పాకిస్థాన్ సరెండర్ అయ్యేందుకు అంగీకరిస్తే, మరి యుద్ధాన్ని ఎందుకు ఆపేశారని ప్రియాంకా అడిగారు. అమెరికా అధ్యక్షుడు ఎందుకు కాల్పుల విరమణ ప్రకటించారని ఆమె ప్రశ్నించారు. ఉగ్రవాద బాధితల బాధను అర్థం చేసుకుంటానని, తనకు వారి బాధ ఏంటో తెలుసు అని, తన తండ్రిని ఉగ్రవాదులు చంపినప్పుడు తన తల్లి ఎలా బాధపడిందో తెలుసు అని ప్రియాంకా అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం కేవలం క్రెడిట్ ఆశిస్తున్నదని, కానీ బాధ్యతను విస్మరిస్తున్నట్లు చెప్పారు. ఇదేమీ స్వర్ణ కిరీటం కాదు అని, ముళ్ల కిరీటం అని ఆమె పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో చనిపోయిన 25 మంది భారతీయ పర్యాటకుల పేర్లను ప్రియాంకా తన ప్రసంగంలో చదివి వినిపించారు.సభలో ప్రియాంకా గాంధీ మాట్లాడుతున్న సమయంలో.. బీజేపీ ఎంపీలు హిందూ అంటూ నినాదాలు చేశారు. అయితే విపక్ష ఎంపీలు దానికి కౌంటర్‌గా ఇండియన్ అంటూ నినాదాలు చేశారు.

# చైనాలో పోటెత్తిన వరద.. 34 మంది మృతి



హైదరాబాద్- ప్రజా స్వేచ్ఛ

ఎడాతెరిపి లేకుండా చైనాలో భారీ వర్షాలు కురిస్తున్నాయి. బీజింగ్ తోపాటు ఆదేశంలోని పలు ప్రాంతాల్లో భారీ వరద ఇళ్లల్లోకి ప్రవేశించింది. దాదాపు ఇప్పటివరకు 34 మంది చనిపోయారని అధికారులు వెల్లడించారు. రంగంలోకి దిగిన సహాయ బృందాలు 80 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రాణనష్టాన్ని తగ్గించాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం అర్ధరాత్రి నుంచి భారీ ఎత్తున వర్షాలు కురిశాయి. బీజింగ్‌లో సగటున 16 సెంటీమీటర్ల (6 అంగుళాలు) కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని, మియున్‌లోని రెండు పట్టణాల్లో 54 సెంటీమీటర్ల (21 అంగుళాలు) వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. మియున్‌లో 1959లో నిర్మించిన రిజర్వాయర్ నుంచి అధికారులు నీటిని విడుదల చేశారు. నదుల నీటి మట్టాలు పెరగడం, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. చెట్లు కూలిపోయాయి. విద్యుత్తు స్తంభాలు విరిగిపోవడంతో పలు ప్రాంతాలు చీకటిమయమయ్యాయి. ఇక కార్లు, బైక్‌లు వరదల్లో కొట్టుకుపోయాయి. మియున్ జిల్లాలో అర్ధరాత్రి నాటికి 28 మంది మరణించగా.. యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు మరణించారని ప్రభుత్వ ప్రకటనలో తెలిపింది. మియున్‌లో దాదాపు 17,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించింది. పొరుగున ఉన్న హెబీ ప్రావిన్స్‌లోని లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారని తెలిపాయి . మరో ఎనిమిది మంది గల్లంతయ్యారు. కమ్యూనికేషన్లు నిలిచిపోయాయని, బంధువులను సంప్రదించలేకపోతున్నట్లు ఒక బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

# చైనాలో పర్యటిస్తా..! : ట్రంప్



వాషింగ్టన్ - ప్రజా స్వేచ్ఛ

చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌తో తాను శిఖరాగ్ర సదస్సు జరపాలనుకోవడం లేదని అమెరికా అధ్యక్షులు ట్రంప్ మంగళవారం చెప్పారు. అయితే, జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు చైనాలో పర్యటించవచ్చునని వ్యాఖ్యానించారు. లేకపోతే తనకు ఆసక్తి లేదన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ ఏడాది చివరిలో ఆసియా దేశాల్లో ట్రంప్ పర్యటించనున్నారు. ఆ సందర్భంగా జిన్‌పింగ్, ట్రంప్‌ల మధ్య సమావేశం జరిగే అవకాశం గురించి ట్రంప్, జిన్‌పింగ్ సహాయకులు చర్చించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, భద్రతా పరమైన ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ట్రంప్ జరిపే పర్యటన ఇరువురు నేతల మధ్య ముఖాముఖి సమావేశానికి వేదిక అవుతుంది. స్టాకహోంలో ఈ వారంలో అమెరికా, చైనా మూడవ దఫా వాణిజ్య చర్చలు జరగనున్నాయి. నేతల భేటీకి ముందు ఈ సమావేశంలో సన్నాహాలు జరిగే అవకాశం వుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 4000 టన్నుల బొగ్గు మాయం..

## వర్షాల వల్ల అలా జరిగి ఉంటుందన్న మంత్రి



షిల్లాంగ్- ప్రజా స్వేచ్ఛ

మేఘాలయాలో సుమారు నాలుగు వేల టన్నుల బొగ్గు అదృశ్యమైంది . ఆ నల్ల బంగారం మాయం కావడం పట్ల రాష్ట్ర సర్కారుపై హైకోర్టు సీరియస్ అయ్యింది. బొగ్గు ఎక్కడికెళ్లిందో చెప్పాలని కోర్టు నిలదీసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ శాఖ మంత్రి కిర్మెన్ షిల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహుశా వర్షాలు, వరదల వల్ల ఆ బొగ్గు కొట్టుకుపోయి ఉంటుందని ఆయన అన్నారు. జోరు వానల వల్ల బొగ్గు మాయమై ఉంటుందన్నారు. రాజాజూ, డెంగన్‌గాన్ గ్రామాల్లో ఉన్న బొగ్గు నిల్వల నుంచి సుమారు 4 వేల టన్నుల బొగ్గు కనిపించకుండాపోయింది. ఆ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.బొగ్గు మాయం గురించి అడిగిన సమయంలో మంత్రి మాట్లాడుతూ.. మేఘాలయాలో అత్యధిక వర్షపాతం కురుస్తుందని, మీకు ఈ విషయం తెలియదని, ఆ వానల వల్ల బొగ్గు కొట్టుకుపోయే ఛాన్సు ఉందని అన్నారు. బొగ్గు ఎలా అదృశ్యమైందో చెప్పడం తన ఉద్దేశం కాదు అని, సహజ పద్ధతిలో ఆ బొగ్గు మాయమైందా లేక అక్రమ విధానాల వల్ల అది పోయిందా అన్న విషయాన్ని తేల్చలేకపోతున్నట్లు ఆయన చెప్పారు. మేఘాలయాలో 2014 నుంచి బొగ్గు మైనింగ్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆపేసింది. పర్యావరణ కారణాలు, అసురక్షిత పద్ధతుల వల్ల బొగ్గు తొవ్వకాలను నిలిపివేశారు.మేఘాలయాలో అక్రమ రీతిలో మైనింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా ఈ ఏడాది ఆరంభంలో ఈస్ట్ జైంతియా కొండల్లో బొగ్గు మైనింగ్‌ను ప్రారంభించారు. ఒకవేళ బొగ్గు మాయమైనా.. అది బ్రతకడం కోసమైతే అక్రమంగా జరిగి ఉంటుందేమో అని, లేదంటే ఆ బొగ్గును ఎవరు తీసుకెళ్తారని మంత్రి అన్నారు.

# ట్రక్కును ఢీకొన్న బస్సు.. 18మంది యాత్రికులు మృతి

జార్ఖండ్ - ప్రజా స్వేచ్ఛ



జార్ఖండ్‌లోని డియోఘర్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల మేరకు కన్వర్ యాత్ర సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల 30 నిముషాలకు మోహన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమునియా అడవి సమీపంలో యాత్రికులతో వెళుతున్న బస్సు గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న ట్రక్కును ఢకొట్టింది. ఈ ప్రమాదంలో 18మంది యాత్రికులు మరణించారు. 20 మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి సహాయక బృందాలు చేరుకున్నాయి. గాయపడినవారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో మతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. స్థానికులు ఈ సంఘటన గురించి మోహన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ప్రియరంజన్‌కు సమాచారం అందించారు. ఆ తర్వాత ప్రియరంజన్ కుమార్ ఒక బందంతో సంఘటనా స్థలానికి చేరుకుని, మోహన్‌పూర్ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌కు సమాచారం అందించారు. సహాయక చర్యలు ప్రారంభించి గాయపడినవారిని అంబులెన్స్ ద్వారా మోహన్‌పూర్ సిహెచ్‌సికి పంపారు. ఈ ప్రమాదంపై ఎంపీ నిషికాంత్ దూబే విచారం వ్యక్తం చేశారు. " నా లోక్‌సభ నియోజకవర్గమైన దేవఘర్‌లో శ్రావణ మాసంలో కన్వర్ యాత్ర సందర్భంగా వెళుతున్న బస్సు, ట్రక్కును ఢకొన్న ప్రమాదంలో 18 మంది భక్తులు మరణించారు. బాబా బైద్యనాథ్ వారి కుటుంబాలకు ఈ నష్టాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నా " అని తెలిపారు.

# పర్యావరణానికే తొలి ప్రాధాన్యత

- ఓఆర్ఆర్ వెలుపలకు కాలుష్యకారక పరిశ్రమలు
- మూసీ అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయండి
- 'మెట్రోరైల్' వేగంగా పూర్తికావాలి
- జూపార్క్ వద్ద పర్యాటకుల కోసం టవర్ల నిర్మాణం
- పురపాలకశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ – ప్రజా స్వేచ్ఛ**
పర్యావరణ పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలనీ, ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలోనూ ఇది కనిపించాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై మంగళవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ సిటీలో కాలుష్య నివారణా చర్యల్ని చేపట్టాలని అధికారుల్ని ఆదేశించారు. ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు కాలుష్యంతో పడుతున్న ఇబ్బందుల్ని వివరించారు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) బయటకు తరలించాలని ఆదేశించారు. వచ్చే 25 ఏండ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. దీనికోసం ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లోని సమస్యలపై అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని కోరారు. అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ, అండర్‌గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దీనికోసం ఆయా శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలనీ, నిర్మాణ రంగ వ్యర్థాలను నగరాల్లో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలాంటి పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) మార్గదర్శకాలను సవరించి, దాన్ని విస్తరింపచేయాలని ఆదేశించారు. హైదరాబాద్ పాతబస్తీలో మెట్రోరైల్ పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. ఈ ప్రాజెక్ట్ కోసం అవసరమైన నిధుల్ని ఇప్పటికే విడుదల చేసినందున పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో జాప్యాన్ని సహించేదిలేదని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనుల్ని పూర్తిచేయాలని చెప్పారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనుల్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌లో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు పనుల్ని వేగవంతం చేయాలని చెప్పారు. అలాగే ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ వంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపైన బ్రిడ్జి కమ్ బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలనీ, అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని చెప్పారు. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల పురోగతిపైనా సమీక్షించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్టీపీ) వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని చెప్పారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హౌటల్ నిర్మించాలనీ, అక్కడి నుంచి చూస్తే హైదరాబాద్ నగరం మొత్తం కనిపించేలా ఉండేలా టవర్ల తరహా నిర్మాణాలు చేపట్టాలని ప్రతిపాదించారు.

# మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పై జిల్లా కలెక్టర్ చొరవ అభినందనీయం





## రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబు

**ప్రజా స్వేచ్ఛ జులై 29 మెదక్ జిల్లా ప్రతినిధి**
మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చొరవ అభినందనీయమని రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబుని ఇచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు. పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు. మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగాఅమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. 136 దేశాలలో ఆర్.టి.ఐ యాక్ట్ అమలులోఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారంఅందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం , పారదర్శకత సార్ధకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ చార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ ఆక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు. రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు.దీని ద్వారా కేసులనుపూర్తిగాపరిష్కరించవచ్చన్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో ఈ అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న గుంత మౌనిక మల్లేష్, మాజీ ఎంపీపీ కొత్తకోట.



**ప్రజా స్వేచ్ఛ జిల్లా ప్రతినిధి. వనపర్తి.**
కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని, ఆనంద్ ఫంక్షన్ హాల్ లో. 14వ వార్డుకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము సురేష్ కూతురు చిరంజీవి లత సౌభాగ్యవతి కొమ్ము హర్ష శ్రీ పుట్టు చీర కార్యక్రమంలో. పాల్గొన్న కొత్తకోట మాజీ 11వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ బిజెపి భరత్ భూషణ్. మదనాపురం మాజీ మార్కెట్ డైరెక్టర్. భాగ్యలక్ష్మి ఎల్ఐసి కృష్ణ గౌడ్ .పాల్గొని చిరంజీవి కొమ్ములత సౌభాగ్యవతి కొమ్ము వర్షశ్రీ కు. ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు. కలిసి పుట్టు చీర కార్యక్రమం శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బందికి పీపీఈ కిట్ల పంపిణీ

**–కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**– ప్రజా స్వేచ్ఛ ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**
బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న పీపీఈ కిట్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంటమాలజీ సిబ్బంది నిరంతరం ప్రజల ఆరోగ్యం,రక్షణ కోసం పనిచేస్తున్న సిబ్బందికి వారి ఆరోగ్యం కూడా కాపాడుకునేందుకు పీపీఈ కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏ ఈ రవీందర్ రెడ్డి, సూపర్వైజర్ నరేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్ ఆర్ కే టీ కాలనీ అభివృద్ధి చేయండి: స్థానిక ప్రజలు




**నరసరావుపేట నియోజకవర్గ – ప్రజా స్వేచ్ఛ**
నరసరావుపేట నియోజకవర్గంలోని స్థానిక ఎస్ ఆర్ కే టీ కాలనీవాసులు సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ కి తమ సమస్యల మీద అర్జీ ఇవ్వడం జరిగింది.కాలనీ ఏర్పాటు చేసి దాదాపు 25 సంవత్సరాలు అవుతున్న కాలనీలో 2000 ఓటింగ్, 5000 జనాభా ఉన్నా ఈ కాలనీ వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడరు సమస్యలను పరిష్కరించరు అంటూ తమ బాధలను తెలియజేశారు ఈ ఎస్ ఆర్ కే టి కాలనీలో రోడ్ల సమస్య, డ్రైనేజీ సమస్య,మరీ ముఖ్యంగా నీటి సమస్య, ఇంటి పన్ను సమస్యలతో సతమతమవుతున్నారు అని,ఏ అధికారి లేదా 6,7 సచివాలయం వారు కూడా మా సమస్యలను పరిష్కరించడం లేదు,కాదు కదా కనీసం వినడం లేదు,ఇంటి స్థలాలు దరఖాస్తు చేస్తే మాకు తెలియదు,మేము మీ ఇంటి స్థలాల దరఖాస్తు కాగితాలను తీసుకోము, ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి మాకు మీ కాలనీకి సంబంధం లేదు,మీరు కేసనపల్లి సచివాలయంలో ఇవ్వాలి,అంటూ మాట్లాడుతున్నారు. కేసానుపల్లి సచివాలయం వెళ్లి కాగితాలు ఇస్తే మాకు సంబంధం లేదు,మీరు ఆరు, ఏడు వార్డుల సచివాలయంలోనే ఇవ్వాలి అని వాళ్లు అంటున్నారు. దయచేసి ఉన్నత స్థాయి అధికారులు,ఎమ్మెల్యే చొరవ తీసుకొని మా కాలనీకి ఒక వార్డు చేసి,ఒక సచివాలయం ఏర్పాటు చేయవలసిందిగా పై సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## జ్యోతి నగర్ పార్కు ను అభివృద్ధి చెయ్యాలి

**కరీంనగర్,– – ప్రజా స్వేచ్ఛ**
జ్యోతి నగర్ శివ థియేటర్ వెనుక ఉన్న పార్కును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కోరుతూ, రాగి సత్యనారాయణ, లాల మురళి మంగళవారం అడిషనల్ కమిషనర్ సువార్తకి దరఖాస్తు అందజేశారు. సీసీ కెమెరాలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# శారాజీపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్



ప్రజా స్వేచ్ఛ-ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి

ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ.హెచ్.సీని సందర్శించి ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు.మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు.ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అన్ని రకాల మందులు,వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు.ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి కి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్ ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు.

# తిరుపతికి పాదయాత్రగా బయలు దేరిన మాణిక్యం



ప్రజా స్వేచ్ఛ -పటాన్ చేరు ప్రతినిధి

పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన సీనియర్ నాయకులు టి.మాణిక్యం మంగళవారం లోక కళ్యాణార్థం తిరుపతికి 5వ సారి పాదయాత్రగా బయలుదేరాడు. కిష్టారెడ్డిపేట లోని దుర్గ మాత ఆలయంలో మాణిక్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతికి పాదయాత్రలకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక కళ్యాణార్థం కోసం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వరుసగా ఐదవ సారి తిరుపతికి పాదయాత్రగా బయలుదేరి, శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామని తెలిపారు. మాణిక్యంతోపాటు పలువురు యువకులు తిరుపతికి పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా బయలుదేరుతున్న మాణిక్యంను అమీన్ పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ముదిరాజ్, మాజీ జడ్పీటిసి గంగుల సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, సీనియర్ నాయకులు పట్నం రాజు, దండు సత్యనారాయణలు శాలువాలతో సన్మానించి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, ఆంజనేయులు, దుర్గయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ




ప్రజా స్వేచ్ఛ -ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి

ఆలేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేట నందు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు షూస్ ఐడి కార్డ్స్ బెల్ట్ వివిధ దాతల ద్వారా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. జ్యోతి రాజు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ బావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు క్రీడా దుస్తుల దాత రచ్చ రామ్ నరసయ్య,షూస్ దాత చిలుకు స్వామి ఐడికార్డ్స్ బెల్ట్ దాత జి అనూజ విద్యార్థిని విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో మండల విపాల్గొన్నారు లక్ష్మి వెంకటయ్య పుట్టల జ్యోతి కంతి నాగరాజ్ చిలుకు కిష్టయ్య గడసంతల మధుసూదన్ కాంతారావు శ్రీనివాస్ కృపాకరు రాజేశ్వర్ సంగీత దయాకర్ దివాకర్ ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్
-రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి

అర్హతలున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చించి రేషన్ దుకాణాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. డబ్బుల కోసం రేషన్ బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. అలా విక్రయిస్తే శాశ్వత ప్రాతిపదికన రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు. చిన్నచిన్న కారణాలతో రేషన్ కార్డుల దరఖాస్తులను తిరస్కరించవద్దని అధికారులకు ఆదేశించారు నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగండి

సార్వత్రిక మానవ విలువలపై గీతంలో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసిన గౌతమ్ రెడ్డి



ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి

విద్యార్థులు విలువలకు పెద్దపీట వేసి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సీఐఐ తెలంగాణ ఉపాధ్యక్షుడు, రీ-సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎం. గౌతమ్ రెడ్డి హితబోధ చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించిన మంగళవారం ఆయన సార్వత్రిక మానవ విలువలపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు

మానవ విలువల యొక్క నాలుగు ప్రధాన స్తంభాలు-నైతిక, సామాజిక, వ్యక్తిగత, ఆధ్యాత్మికలతో కూడిన బాధ్యతాయుతమైన, దయగల వ్యక్తులను నిర్మించడం యొక్క ప్రాముఖ్యతను గౌతమ్ వివరించారు నిజాయితీ, సమగ్రత, న్యాయబద్ధత, జవాబుదారీతనం వంటి నైతిక విలువలు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని చెప్పారు గౌరవం, సానుభూతి, సహకారం, సహనం వంటి సామాజిక విలువలు సామరస్యపూర్వక జీవనానికి అవసరమన్నారు వ్యక్తిగత వృద్ధి, ఆత్మగౌరవం, ఆశయం, పట్టుదల వంటి వ్యక్తిగత విలువలను ఆచరించాలని సూచించారు కరుణ, క్షమ, వినయం, మానవత్వం, సానుభూతి వంటి మతంతో సంబంధంలేని ఆధ్యాత్మిక విలువలు వినయాన్ని పెంపొందిస్తాయని గౌతమ్ రెడ్డి చెప్పారు స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్డీజీలు) మద్దతు ఇవ్వాలని గీతం బీటెక్ విద్యార్థులకు గౌతమ్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, మనకు అందుబాటులో ఉన్న వనరులను అవసరమైన మేరకు ధర్మబద్ధంగా, భవిష్యత్తు తరాలను కూడా దృష్టిలో పెట్టుకుని వినియోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆహారాన్ని అవసరమైన మేరకు తృప్తిగా భుజించాలని, ఎట్టి పరిస్థితులలోనూ వృధా చేయకూడదన్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని ఆయన కోరారు బీటెక్ విద్యార్థులు గీతంలో గడిపే నాలుగేళ్లు పరివర్తన కలిగించే కాలం అవుతుందని, వ్యక్తిగత సంతృప్తిని సాధించడానికి, సమాజానికి సానుకూలంగా దోహదపడటానికి ఈ విలువలకు అనుగుణంగా జీవించాలని గౌతమ్ రెడ్డి సూచించారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి అతిథిని సత్కరించి, స్వాగతించగా, ఈ కార్యక్రమాన్ని బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి. త్రినాథరావు సమన్వయం చేశారు.

# టి యు డబ్ల్యూ జే సమైక్యతతో పనులు సాధిద్దాం

-జర్నలిస్టుల ఐక్యతకు ఆదర్శం వనపర్తి.
-యూనియన్ లో భారీగా చేరికలు.
-గుండ్రాతి మధు గౌడ్ రాష్ట్ర కార్యదర్శి



ప్రజా స్వేచ్ఛ వనపర్తి.

వనపర్తి జిల్లా, కేంద్రం ఏర్పాటు నుండి బలమైన యూనియన్ గా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నాయకుల పనితీరు పట్ల వారు చేస్తున్న కృషి ఫలితాలే మన మనసును ఆకర్షిస్తూ మన కంటికి కనిపిస్తున్న అంశాలపై నేడు సభ్యత్వం పొందిన వ్యక్తులతో వారు మాట్లాడిన విధానంపై ప్రతి ఒక్కరి గుండెను కదిలించేలా యూనియన్ బలోపేతానికి మా వంతు సహకారాన్ని ఏ విధంగా అందించాలి మేము యూనియన్ కోసం జర్నలిస్టులు సహకారాన్ని అందిస్తామని జిల్లా మండల జిల్లా రాష్ట్ర స్థాయి వారు యూనియన్ నేతలు ఈ రెండు సంవత్సరాలు మంచి కార్యక్రమాలు చేపట్టాలని జర్నలిస్టులు కోరారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శ గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ.. నేను యూనియన్ కోసం నిరంతరం మీ మధ్యలో ఉంటూ, ప్రతి కుటుంబాన్ని నా కుటుంబంలో భావిస్తానని, ఏ చిన్న బాధ మీకు కలిగిన నేను స్పందిస్తానని వారు మనస్పూర్తిగా హామీ ఇవ్వడంతో ప్రతి జర్నలిస్టుల హృదయాలను వారు కట్టి పారేసినంత పని అయింది. ప్రస్తుతం వారి ఆలోచన విధానంలో నాకు గతంలో బాధ్యత కంటే రాష్ట్రస్థాయి బాధ్యత ఎక్కువ అయినా నాకు వనపర్తి జిల్లా కమిటీపై యువకులు పనిచేసేవారు ఎన్నుకున్నందుకు నాకు పని భారం తగ్గిందని నా యొక్క సమయాన్ని ఇంకో మంచి పనులు మంచి పనుల కోసం ఆలోచిస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టులు వారు సేకరిస్తున్న వార్తలను, సమాజం మేలు కొరకు వార్తలను రాయాలని వాటిపైన ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే యూనియన్ వారికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టుల కోసం విద్యా వైద్యం అందుబాటులోకి వచ్చిందని భవిష్యత్తులో ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, రైల్వే పాసులపై దృష్టి సరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరావు, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల చారి, సీనియర్ జర్నలిస్టులు కె.వెంకట్ గౌడ్, పెద్దమందడి మండల జర్నలిస్టులు గడ్డమిది నాగరాజు, ఎస్.అశోక్ కుమార్, బండి రాజు, బాజా శేఖర్, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్ ప్రతినిధి




సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్,బత్తి రవీందర్ గౌడ్,ఐటి పాముల పుష్ప,ఎక్కల దేవి శ్రీనివాస్,కదిరేని స్వామి,కన్నె కంతి శ్రీనివాసచారి,కొండూరు శ్రీరాములు,దండ మల్లికార్జున్, బొడిగెసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# వరుస పతనాలాలకు బ్రేక్.. భారీగా లాభపడ్డ స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై29**
: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు తెరపడింది. బ్లూచిప్ సంస్థలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో సూచీలు కదంతొక్కాయి. ఇంట్రాడేలో 500 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 446.94 పాయింట్లు అందుకొని తిరిగి 81 వేల పాయింట్ల పైకి ఎగిసింది. చివరకు 81,337.85 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ సైతం 140.20 పాయింట్లు ఎగబాకి 24,821.10 వద్ద ముగిసింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలపై ప్రతిష్ఠంభన నెలకొన్నప్పటికీ మదుపరులు కొనుగోళ్లకు మొగ్గుచూపారని, వచ్చే నెల 1న అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపుపై ప్రకటన చేసే అవకాశం ఉండటం సూచీల్లో జోష్ పెంచిందని దలాల్ స్ట్రీట్



వర్గాలు వెల్లడించాయి.

**రిలయన్స్ దూకుడు**
రిలయన్స్ షేరు దూసుకుపోయింది. కంపెనీ షేరు 2.21 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, లార్సెన్ అండ్ టుబ్రో, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటర్స్ షేర్లు ర్యాలీ కొనసాగించాయి. అలాగే ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, మారుతి, బజాజ్ ఫైనాన్స్‌లు లాభపడగా..యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టైటాన్, ఐటీసీలు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ రంగ సూచీ అత్యధికంగా 1.64 శాతం లాభపడగా, టెలికాం 1.50 శాతం, ఎనర్జీ 1.22 శాతం, ఇండస్ట్రియల్స్ 1.20 శాతం, హెల్త్‌కేర్ 1.15 శాతం, కమోడిటీస్ 1.05 శాతం, వాహన రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

**టీసీఎస్ ధమాల్**
భారీ స్థాయిలో ఉద్యోగులను తొలగించడానికి సిద్ధమవుతున్న దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)కు భారీ షాక్ తగిలింది. గడిచిన రెండు రోజుల్లో కంపెనీ షేరు భారీగా పడిపోవడంతో రూ.28 వేల కోట్ల మార్కెట్ విలువ హారతి కర్పూరంలా కరిగిపోయింది. సోమవారం 2 శాతం నష్టపోయిన షేరు, మంగళవారం ఒక్క శాతం వరకు కోల్పోయింది. దీంతో గడిచిన రెండు రోజుల్లో టీసీఎస్ మార్కెట్ క్యాప్ రూ.28,148.72 కోట్లు కరిగిపోయి రూ.11,05,886.54 కోట్లకు పడిపోయింది.

## ఉద్యోగులకు టీసీఎస్ మరో షాక్..!

### నో శాలరీ హైక్స్, సీనియర్ల నియామకాలు నిలిపివేత..




భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అయితే, ఈ లేఆఫ్స్ ప్రకటన అనంతరం సంస్థ తాజాగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. కొత్త ఉద్యోగ నియామకాలను నిలిపివేసినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ లెవెల్ ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అదేవిధంగా వార్షిక వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.అంతేకాదు, బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియను మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూడదనే నియమాన్ని టీసీఎస్ అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇక మధ్యస్థ, సీనియర్ స్థాయి ఉద్యోగుల తొలగింపు ద్వారా టీసీఎస్‌కి ఏటా 300 నుంచి 400 మిలియన్ డాలర్లు అంటే రూ.2,400 కోట్ల నుంచి రూ. 3,600 కోట్ల వరకూ ఆదా అవుతుందని ఓ సీనియర్ ఐటీ విశ్లేషకుడు అంచనా వేశారు.

# జియో క్లౌడ్ పీసీ సేవలు

న్యూఢిల్లీ, జూలై 29
టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో.. సబ్‌స్క్రిప్షన్ ఆధారంగా పర్సనల్ కంప్యూటర్ సేవలను ప్రారంభించింది. ఇక నుంచి పర్సనల్ కంప్యూటర్‌లోనూ టీవీని తిలకించవచ్చును. కంపెనీ వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారం ఆధారంగా రూ.599 ప్రారంభ ధరతో నెలవారీ ప్లాన్‌ను, దీనికి జీఎస్టీ అదనమని వెల్లడించింది. అలాగే వార్షిక ప్లాన్‌ను రూ.4,599గా నిర్ణయించింది.దీనికి కూడా జీఎస్టీ అదనంగా చెల్లించాల్సివుంటుంది. అంటే నెలకు రూ.383 చెల్లిస్తే సరిపోతున్నదన్న మాట. ఒకే ప్లాన్‌కింద పీసీ సర్వీసులు, జియోఫైబర్, జియో




ఎయిర్‌ఫైబర్ సేవలు పొందవచ్చును. 8జీబీ ర్యామ్, 100 జీబీ క్లౌడ్ స్టోరేజ్ సేవలకుగాను సబ్‌స్క్రైబర్లు..కీబోర్డ్, మౌస్‌ని తీసుకోవాల్సివుంటుంది.

# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న రవీంద్ర జడేజా

రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్–గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని




నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు.2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

## స్పోర్ట్స్

## బెంగళూరులో దులీప్ ట్రోఫీ.. నాగ్‌పూర్‌లో ఇరానీ కప్..!



దేశవాళీ క్రికెట్ పండుగకు మరో ఇరవై రోజుల్లో తెరలేవనుంది. ఆగస్టు చివరి వారంలో బెంగళూరు వేదికగా దులీప్ ట్రోఫీ తో డొమెస్టిక్ సీజన్ 2025–26 ప్రారంభం కానుంది. ఆ వెంటనే టీ20 ఫార్మాట్లో జరుగబోయే ఇరానీ కప్ మ్యాచ్‌లకు నాగ్‌పూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి టీమిండియా స్టార్ తిలక్ వర్మ సారథిగా తన తడాఖా చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీలో తిలక్ సౌత్ జోన్ జట్టును నడిపించనున్నాడుదులీప్ ట్రోఫీ ఇంటర్ జోన్ ఫార్మాట్లో జరుగనున్న దులీప్ ట్రోఫీఆగస్టు 18న మొదలై సెప్టెంబర్ 15న ముగుస్తుంది. బీసీసీఐ కొత్తగా నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. టైటిల్ కోసం ఆరుజట్లు కాచుకొని ఉన్నాయి. సౌత్ జోన్, సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఉత్తర జోన్, తూర్పు జోన్, ఈశాన్య జోన్ టీమ్స్ తలపడనున్నాయి. వీటిలో సౌత్, వెస్ట్ జోన్ జట్లు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఆగస్ట్ 28నార్త్, ఈస్ట్ మధ్య ఆగస్టు 31న సెంట్రల్, ఈశాన్య జోన్ల మధ్య క్వార్టర్ ఫైనల్ ఫైట్ జరుగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకూ సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 11న జరిగే ఫైనల్‌తో టైటిల్ విజేత ఎవరో తేలిపోనుంది.

**కరుణ్ ఏ జట్టుకు**
దులీప్ ట్రోఫీ తర్వాత నాగ్‌పూర్ వేదికగా ఇరానీకప్ జరుగనుంది. గత సీజన్ రంజీ విజేత విదర్భ, రెస్ట్ ఆఫ్ ఇండియాను ఢీకొననుంది. అయితే.. నిరుడు విదర్భ తరఫున పరుగుల వరద పారించిన కరుణ్ నాయర్ ఈసారి ఆడతాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఈమధ్యే అతడు సొంత జట్టు కర్నాటకకు మారాడు. కానీ, సౌత్ జోన్ సెలెక్టర్లు మాత్రం కరుణ్‌ను దులీప్ ట్రోఫీ స్క్వాడ్‌లోకి తీసుకోలేదు.


# 42 ఫోర్లు, 3 సిక్సర్లతో 401 పరుగులు.. సెల్యూట్ చేసిన వైభవ్ సూర్యవంశీ.. అసలు మ్యాటర్ ఏంటంటే?

వైభవ్ సూర్యవంశీ సీనియర్ క్రికెట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లను యోధులుగా అభివర్ణించాడు. ఈ ఆటగాళ్లు యోధులంటూ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో ఈ బ్యాటర్స్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను డ్రా చేసుకున్నారు. ఈ నలుగురు ఆటగాళ్ళు మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో చాలా పరుగులు సాధించిన సంగతి తెలిసిందే. భారత జట్టు 401 పరుగులు చేసింది. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడి చారిత్రాత్మక డ్రాను సాధించారు. భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు వెనుకబడి ఉంది. ఆ తరువాత రెండవ ఇన్నింగ్స్‌లో సున్నా స్కోరుతో 2 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత, గిల్, కేఎల్ తెలివిగా బ్యాటింగ్ చేసి జట్టును ఇబ్బందుల నుంచి భారత జట్టును బయట పడేశారు.



మిగిలిన పనిని రవీంద్ర జడేజా, సుందర్ చేశారు.వైభవ్ సూర్యవంశీ తన ఇన్‌స్టా స్టోరీలో కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, శుభ్‌మన్ గిల్ పొటోలను పంచుకున్నాడు. ఇది ఈ నలుగురు బ్యాటర్స్ రెండవ ఇన్నింగ్స్‌లో చేసిన పరుగుల సంఖ్యను కూడా పేర్కొన్నాడు. మాంచెస్టర్ టెస్ట్‌లో రాహుల్ రెండవ ఇన్నింగ్స్‌లో 90 పరుగులు చేయగా, గిల్ 103 పరుగులు, రవీంద్ర జడేజా 107 అజేయంగా, వాషింగ్టన్ సుందర్ 101 అజేయంగా పరుగులు సాధించిన సంగతి తెలిసిందే.45 సిక్సర్లు, ఫోర్లతో 401 పరుగులు..

కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 238 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 103 పరుగులు చేయగా, కేఎల్ రాహుల్ 230 బంతుల్లో 90 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 8 ఫోర్లతో 90 పరుగులు చేశాడు. వాషింగ్టన్ సుందర్ 206 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జడేజా 185 బంతుల్లో 107 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 13 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా నిలిచాడు.




# రాజాసాబ్ నుంచి సంజూ బాబా వచ్చేశాడు..

## భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ . హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబారు భామ మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు.ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది.మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.

# బ్యూటిఫుల్ లుక్‌లో ప్రియాంక జవాల్కర్



# మతిపోగొడుతున్న ఫరియా అబ్దుల్లా

హైదరాబాదీ అమ్మాయి ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 2021లో తెలుగులో వచ్చిన జాతిరత్నాలు సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ పొడుగుకాళ్ల సుందరి. సినిమాల్లోకి రాకముందు మోడలింగ్, థియేటర్ ఆర్టిస్ట్‌గా, యూట్యూబర్‌గా పలు వీడియోలు చేసింది.అలాగే ఓ వెబ్ సిరీస్ లోనూ నటించింది. అఖిల్ హీరోగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలో చిన్న పాత్ర చేసింది. అలాగే నాగార్జున, నాగ చైతన్య బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ సాంగ్ లో తన డాన్స్ తో ఆకట్టుకుంది ఈ బ్యూటీ.. తర్వాత వరుసగా సినిమాలు చేసింది కానీ హిట్స్ అందుకోలేకపోయింది.లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్. రవితేజ రావణాసుర, రీసెంట్ గా అల్లరి నరేష్ హీరోగా నటించిన ఆ ఒక్కటీ అడక్కు సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు ఫరియా అబ్దుల్లా సక్సెస్ తెచ్చిపెట్టలేదు. ఇక ఇప్పుడు మత్తు వదలరా 2 సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా గ్లామరస్ గా కనిపించనుంది.రీసెంట్ గా ప్రభాస్ నటించిన కల్కి సినిమాలో ఓ సాంగ్ లో ఇలా కనిపించి అలా మాయం అయ్యింది ఈ చిన్నది. అలాగే ఓ డాన్స్ షోలో జడ్జ్ గాను చేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. కొత్త సినిమాలు అనౌన్స్ చేయడం లేదు ఈ భామ. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటుంది. ఈ మధ్యకాలంలో తన అందాలతో ఆకట్టుకుంటోంది ఈ బ్యూటీ. హాట్ హాట్ ఫొటోలతో సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది ఈ అమ్మడు. తాజాగా ఉల్లిపొరలాంటి చీరలో వయ్యారాలు ఒలకబోసింది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.





# పింక్ కలర్ లెహంగాలో ర్యాంప్ వాక్

బాలీవుడ్ యంగ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఓ ఫ్యాషన్ ఈవెంట్‌లో తళుక్కున మెరిశారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరుగుతున్న హ్యుందాయ్ ఇండియా కౌచర్ వీక్ 2025 లో సందడి చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ జయంతి రెడ్డి రూపొందించిన పింక్ కలర్ లెహంగాలో ర్యాంప్ వాక్ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.ఇక సినిమాల విషయానికొస్తే ఎన్టీఆర్ సినిమా దేవరతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ కపూర్.. ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో పాటు హోమ్‌బౌండ్, సన్నీ సంస్కారి కి తులసి కుమారి, పరమ్ సుందరి లాంటి బాలీవుడ్ సినిమాల్లో కనిపించనుంది.

# హైప్ పెంచేస్తున్న లావణ్య త్రిపాఠి సతీలీలావతి టీజర్ లుక్




2022లో నటించిన హ్యాపీ బర్త్ డే సినిమా తర్వాత లావణ్య త్రిపాఠి నుంచి వస్తోన్న చిత్రం సతీలీలావతి. ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే చాలా రోజుల క్రితం లాంచ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.తాజాగా ఈ మూవీ టీజర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. సతీలీలావతి టీజర్‌ను రేపు ఉదయం 10:30 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. లవ్, డ్రామా ఎలిమెంట్స్‌తో సాగే ఫన్నీ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన టీజర్ అప్‌డేట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.కొంతకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న లావణ్య త్రిపాఠి సతీలీలావతిగా గ్రాండ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని గట్టిగానే ఫిక్సయినట్టు ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ హింట్ ఇచ్చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్‌బాబు ఎం, రాజేష్.టి నిర్మిస్తుండగా.. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068- Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492